## క్లుప్తంగా

### పేదల ఆరోగ్యానికి పూర్తి భద్రత


అర్ధవరంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం: పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పూర్తిబాధ్యత వహిస్తుందని, అందువల్లనే వైద్యరంగానికి కనీవినీ ఎరుగని రీతిలో నిధుల కేటాయిస్తోందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శనివారం గణపవరం మండలం అర్ధవరం సచివాలయంలో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ డాక్టర్ శిబిరాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు, మందులపై ఆరా తీశారు. వైద్యం కోసం వచ్చిన రోగులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.వైద్యురాలు కిరణ్మయి, సీహెచ్‌వో జాలాది విల్సన్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అర్ధవరం రాము, సర్పంచ్ గాతల సుజాత, ఎంపీటీసీ సభ్యుడు దత్తాడి సుభాష్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

### వైఎస్సార్ సీపీ నేతలకు ఎమ్మెల్యే పరామర్శ

దెందులూరు: కొవ్వలిలో అనారోగ్యంతో వైద్య సేవలు పొందుతున్న వైఎస్సార్ సీపీ నేత కొవ్వలి సొసైటీ మాజీ చైర్మన్ సునీల్ రాజాను, రోడ్డు ప్రమాదంలో గాయపడిన పూజారి ఆనంద్‌ను ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి శనివారం పరామర్శించారు. త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, మండల వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర, కొవ్వలి సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము, ఎంపీటీసీ గోరిపర్తి వరలక్ష్మి రంగారావు ఉన్నారు.

### అర్హతే ప్రామాణికంగా పథకాల అమలు


తల్లాపురంలో వైఎస్ విగ్రహం ఆవిష్కరించి మాట్లాడుతున్న ఎంపీ కోటగిరి శ్రీధర్

ఉంగుటూరు: ప్రజలంతా ఏకమై వైఎస్సార్ సీపీకి రాష్ట్రంలో 175 సీట్లలో విజయం అందించి సీఎం వైఎస్ జగన్‌కు బహుమతిగా ఇవ్వాలని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ కోరారు. శనివారం ఉంగుటూరు మండలం తల్లాపురంలో ఆ గ్రామ వైసీపీ నాయకుడు మాజీ సర్పంచి పైడిముక్కల రామకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. తల్లాపురంలో పార్టీ నాయకులు నిర్మించిన వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో కోటగిరి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగిందని అన్నారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించామని, లబ్ధి పొందని వారి కోసం జగనన్న సురక్ష పథకాన్ని సీఎం జగన్ ప్రవేశపెట్టారని అన్నారు. గ్రామంలో 178వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటా ఎంపీ కోటగిరి, ఎమ్మెల్యే వాసుబాబు తిరిగారు. ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ అవినీతి లేని పాలన జగన్ సాగిస్తున్నారని అన్నారు. వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సీఎం జగన్‌కు ప్రజలంతా అండగా నిలివాలని వాసుబాబు కోరారు. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, మండల కన్వీనర్ మరడ మంగరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, మహిళా అధ్యక్షురాలు మంద జయలక్ష్మి, నాయకులు పెనుగొండ బాలకృష్ణ, పుప్పాల గోపి, దొంతంశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ మండల నేత శ్రీనివాస్


వైఎస్సార్‌సీపీలో చేరిన పసుమర్తి శ్రీనివాస్‌కు స్వీట్ తినిపిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: దెందులూరు మండలంలో టీడీపీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. టీడీపీ మండల నాయకుడు, గోపన్నపాలెం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ పసుమర్తి శ్రీనివాస్ డాక్టర్ వైఎస్సార్ జయంతి సందర్భంగా శనివారం వైఎస్సార్ సీపీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, వ్యవసాయ సలహా మండలి దెందులూరు మండల చైర్మన్ కొండేటి గంగాధరబాబు, సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరంకి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, శ్రీనివాస్ మెడలో పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎంపీటీసీలు ఏనుగు అంజలి ప్రసాద్, సువ్వా ప్రభుదాసు ఉన్నారు.


భీమడోలు : మొక్కలు నాటుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు


ఉంగుటూరు: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు


నిడమర్రు: పెదనింద్రకొలనులో కేక్ కట్ చేస్తున్న నాయకులు


భీమడోలు: భువనపల్లిలో రేవడ శ్రీనివాస్ దంపతులకు సత్కారం

# ప్రజల గుండెల్లో కొలువైన వైఎస్సార్

- వాడవాడలా వైఎస్సార్ జయంత్యుత్సవాలు
- ఘనంగా నివాళులర్పించిన నాయకులు, ప్రజలు

గణపవరం: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని శనివారం వాడవాడలా అట్టహాసంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు ప్రజలు, వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు చోట్ల సేవా కార్యక్రమాలు, అన్నసమారాధనలు నిర్వహించారు. గణపవరంలోని చినరామచంద్రపురం వైఎస్సార్ ఇందిరమ్మ కాలనీలో వైఎస్సార్ విగ్రహం వద్ద ఆయన జయంత్యుత్సవాన్ని మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ వైఎస్సార్ భౌతికంగా మన మధ్య లేకున్నా ప్రజలందరి గుండెల్లో కొలువై ఉన్నారని అన్నారు. వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే వాసుబాబు, రాష్ట్ర సూర్యబలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, ఎంపీపీ అర్ధవరం రాము, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, సర్పంచ్ మూర అలంకారం తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు కాకర్ల శ్రీను, నడింపల్లి సోమరాజు, కొండేటి వెంకటరత్నం, గాజుల వెంకటేశ్వరరావు, తెనాలి సునీల్, రొంగల శ్రీను, కూసంపూడి రామకృష్ణంరాజు, షేక్ షాజహాన్, సంకు శేషు, సంకు కొండలరావునాయుడు, రాజబాబు, నన్నేటి మోహన్ పాల్గొన్నారు. సరిపల్లె కాలనీలో పార్టీ నాయకులు చనుమూరి శివ ఆధ్వర్యంలో, వెంకట్రాజపురంలో సర్పంచ్ మల్లంపల్లి సురేష్, నాయకులు, జల్లి కొమ్మరలో సర్పంచ్ కురెళ్ల వెంకటరత్నం, ఎ.గోపవరంలో సర్పంచ్ పాతంశెట్టి శ్రీను, పిప్పరలో వైఎస్సార్‌టీఎఫ్ నాయకుడు కాకర శ్యాంసన్ తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**పేదల పాలిట పెన్నిధి వైఎస్సార్**

భీమడోలు: పేదల పెన్నిధి దివంగత సీఎం వైఎస్ ఆశయ సాధన లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని భీమడోలు వైసీపీ మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్ అన్నారు. దివంగత సీఎం వైఎస్సార్ జయంతి సందర్భంగా భీమడోలు, ఆర్జావారిగూడెం, పోలసానిపల్లి, పెదలింగంపాడు, గుండుగొలను, కోడూరుపాడు, పూళ్ల, ఎంఎంపురం, ఆగడాలలంక, అంబర్‌పేట, వడ్లపట్ల గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, చైతన్య యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పాము మాన్‌సింగ్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్ పాల్గొన్నారు. పోలసానిపల్లిలో సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా, ఎంపీటీసీ అంబటి దేవీ నాగేంద్రప్రసాద్, కోడూరుపాడులో సర్పంచ్ మానుకొండ నాగేశ్వరరావు, ఆగడాలలంకలో ఎంపీపీ కనమాల రామయ్య, గుండుగొలనులో ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు, పెదలింగంపాడులో రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు కురమా కిషోర్ తదితరులు నివాళులర్పించారు. మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, ఎంపీటీసీ పొల్నాటి శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, రామిశెట్టి శ్రీను, సొసైటీ డైరెక్టర్లు సవలం నాని, కిలపర్తి భాస్కరరావు, మాజీ వైస్ ఎంపీపీ నెక్కలపూడి సత్యనారాయణ, నాయకులు కిలపర్తి రుగ్మాంగధరరావు, వర్దినీడి పుణ్యవతి సాయి, దాసరి దశకుమార్ పాల్గొన్నారు.

**పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత**

భీమడోలు: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మండల పార్టీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర జీవ వైవిధ్య మండలి ఆధ్వర్యంలో చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు డాక్టర్ పాము మాన్‌సింగ్ సహకారంతో దివంగత సీఎం వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని భీమడోలులో శనివారం మొక్కలు నాటారు. మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.


గణపవరం: కేక్ కోస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు, నాయకులు

**రేవడ శ్రీనివాస్ దంపతులకు సత్కారం**

భీమడోలు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకుని రేవడ శ్రీనివాస్ దంపతులు సమాజ సేవలందించడం అభినందనీయమని ఎమ్మెల్యే వాసుబాబు అన్నారు. భీమడోలు అరుంధతీ కాలనీలోని పేద కుటుంబానికి చెందిన రేవడ శ్రీనివాస్, నాగమణి దంపతులు కొన్నేళ్ల క్రితం అనారోగ్యం బారిన పడ్డారు. ఆరోగ్య శ్రీ పథకంలో రూ.4లక్షలతో నాగమణి వెన్నుపూసకు ఆపరేషన్, రూ.5లక్షలతో ఆరోగ్యశ్రీలో శ్రీనివాస్‌కు గుండె ఆపరేషన్లు ఉచితంగా చేసారు. వైఎస్సార్ అభిమానులైన వారు సామాజిక సేవలో భాగంగా భీమడోలు బైపాస్ రోడ్డు వద్ద వేసవిలో స్వచ్ఛందంగా 40 రోజుల పాటు భక్తులు, ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగను పంపిణీ చేశారు. దివంగత సీఎం వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని శనివారం రేవడ శ్రీనివాస్, నాగమణి దంపతులను ఎమ్మెల్యే వాసుబాబు భువనపల్లిలో అభినందించి, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి, రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.

**బువ్వనపల్లిలో దుప్పట్ల పంపిణీ**

నిడమర్రు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా బువ్వనపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పాల్గొని పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పార్టీ శ్రేణులతో కలిసి వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. పార్టీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంకు నాగేషు. గ్రామపార్టీ అధ్యక్షుడు కాన్వెంట్ శ్రీను, వైస్ ఎంపీపీ సమయం వీర రాఘవులు, ఉప సర్పంచ్ వెల్లంకి నరేష్, పార్టీ శ్రేణులు సంకు శ్రీను, సంకు కొండలరావు నాయుడు, అలుమోలు గంగారాం, అలుమోలు శ్రీను, గాజుల నాగేశ్వరరావు, బూసాల బాలాజీ, సత్తి వెంకటరెడ్డి, ఎండీ రాంతుల్లా , కోడూరి సుబ్రహ్మణ్యం, సంకు ఏడుకొండలు, ఎర్రా ఆదినారాయణ ఉన్నారు. పెదనింద్రకొలనులో జెడ్పీటీసీ కోడే కాశి వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. గ్రామపార్టీ అధ్యక్షుడు కోడూరి రాంబాబు, సర్పంచ్ ముగ్గళ్ల యాకోబు, ఎంపీటీసీ చినిమిల్లి నరసింహమూర్తి, సొసైటీ అధ్యక్షుడు దాట్ల శివవర్మ, మాజీ అధ్యక్షుడు చినిమిల్లి శ్రీను, వేగేశ్న వెంకట సుబ్బరాజు, పనస అప్పారావు, ఆవాల రాంబాబు, పుప్పాల సుబ్బారావు, కొవర్తి కృష్ణ, విప్పర్తి మధు, చింతలపాటి నాగరాజు, అల్లాడ అబ్బులు, బెవర రాంబాబు, పేపకాల కృష్ణ, బదిరెడ్డి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అడవికొలనులో నిర్వహించిన కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు నిమ్మల బుజ్జి, ఆర్‌బీకే చైర్మన్ పాపోలు సుబ్బారావు, దేవస్థానం చైర్మన్ సుబ్రహ్మణ్యం, పాపోలు తిరుమల రావు, నిమ్మల రమేష్, గుండుమోలు చిన్న, చంటి పాల్గొన్నారు.

**ఘనంగా నివాళులు**

ఉంగుటూరు: చేబ్రోలులో వైఎస్ విగ్రహానికి సొసైటీ అధ్యక్షుడు యెలిశెట్టి పాపారావు బాబ్జి, మాజీ సర్పంచి కరణం బుజ్జి, ఎంపీటీసీ సభ్యులు, మనసాల నాగమణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాయిలక్ష్మి, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాజహాను, ఆకుల రాజ, గ్రామ కమిటీ అధ్యక్షుడు ముత్తా బుజ్జి పాల్గొన్నారు. ఉంగుటూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ గంట శ్రీలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు పెనుగొండ బాలకృష్ణ, సందక రాంబాబు, నాయకులు బావన సూరిబాబు, రంగు వెంకటేశ్వరరావు, మహిళా మండలి అధ్యక్షురాలు మంద జయలక్ష్మి పాల్గొన్నారు. ఎ.గోకవరంలో, నారాయణపురంలో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి మంగరావు, ఉపసర్పంచి అడపా శ్రీనివాసరావు, ఎంపీటీసీ బండారు నాగరాజు పాల్గొన్నారు. కైకరంలో పార్టీ నాయకులు పుప్పాలగోపి, కొరిపల్లి శ్రీను పాల్గొన్నారు.

# డాక్టర్ వైఎస్సార్ పాలన స్వర్ణయుగం

దెందులూరు: చరిత్రలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన కాలం స్వర్ణయుగమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శనివారం డాక్టర్ వైఎస్సార్ జయంతిని దెందులూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. వేగవరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పాల్గొన్నారు. పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరంకి సత్యనారాయణ, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, వ్యవసాయ సలహామండలి చైర్మన్ కొండేటి గంగాధరబాబు, ఎంపీటీసీలు సువ్వా ప్రభుదాసు, ఏనుగు అంజలి ప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీరామవరంలో కామిరెడ్డి నాని ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు అక్కినేని శ్రీనివాస్, ఎంపీటీసీ కాలి ఇశ్రాయేలు, రాంబాబు, వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దెందులూరులో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కమ్మ శివరామకృష్ణ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పోకల రాంబాబు, పార్టీ జిల్లా కార్యదర్శి కట్టా ఏసుబాబు, చల్లా మేరీరాజు, విద్యావిభాగం మండల అధ్యక్షుడు వన్నెకూటి సుందరం, సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, ఏఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలాదేవి, నాయుడు గణపతి, పాల్గొన్నారు.గాలాయగూడెం సెంటరులో సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్ తోట అచ్చియ్య, బోయిపాటి గణేష్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. ఎంపీటీసీ సొంగా ప్రమీలారాణి, పెద్దిశెట్టి బసవయ్య, తోట వెంకన్న, వార్డు మెంబర్లు మోర్ల రమణ, శ్రీధర్, రాజేష్ పాల్గొన్నారు. సోమవరప్పాడులో మండల వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర, సర్పంచ్ సరిగే నాగరాజు, సొసైటీ చైర్మన్ వేమూరి బసవపున్నయ్య వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొవ్వలిలో ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, మండల వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, ఎంపీటీసీ గోరిపర్తి వరలక్ష్మి రంగారావు, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము, జిల్లా కార్యదర్శి గొల్ల వీరాస్వామి, వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దోసపాడు, పోతునూరు, సీతంపేట, ముప్పవరం, చల్లచింతలపూడి, పెరుగ్గూడెం, జోగన్నపాలెం, మసీదుపాడు, సానిగూడెం, అలుగులగూడెంలో నాయకులు కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**భారీ ర్యాలీ**

దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి భారీ ర్యాలీ నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ర్యాలీకి జెండా ఊపి ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాలీని ప్రారంభించారు. జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, పెదపాడు ఎంపీపీ బత్తిన రత్నకుమారి, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి ర్యాలీలో పాల్గొన్నారు. దెందులూరు, పెదపాడు, పెదవేగి, ఏలూరు రూరల్ మండలాల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ర్యాలీలో పాల్గొన్నారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గంటా ప్రసాద్, దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, జెడ్పీ వైస్ చైర్మన్ పీ విజయ్‌బాబు, ఏలూరు జెడ్పీటీసీ మండలి సరస్వతి కొండలరావు, ఆళ్ళ సతీష్ చౌదరి, ఏలూరు ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు, పార్టీ మండలాల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, తేరా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


దెందులూరు: వేగవరంలో వైఎస్సార్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి


పెదవేగి: బాపిరాజుగూడెంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కొఠారు తదితరులు


పెదపాడు: వైఎస్సార్ జయంత్యుత్సవంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు


పెదపాడు: అప్పనవీడులో వైఎస్సార్ జయంతి వేడుకల్లో అప్పన ప్రసాద్ తదితరులు

**వాడవాడలా వైఎస్సార్ జయంతి**

పెదవేగి : పెదవేగిలోని స్థానిక వైఎస్సార్ సెంటర్ వద్ద దివంగత నేత డాక్టర్ వైఎస్సార్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. పెదవేగి ఎంపీపీ తాతా రమ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ మెట్లపల్లి సూరిబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, పెదవేగి మాజీ సర్పంచ్ తాతా సత్యనారాయణ, పెదవేగి వైసీపీ ప్రెసిడెంట్ తాతా మురళి పాల్గొన్నారు.

పెదవేగి మండలం నడిపల్లిలో నిర్వహించిన కార్యక్రమం గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, సచివాలయ కన్వీనర్ ఊక్కుర్తి నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ నాయకుడు గొట్టిటీ స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.నడిపల్లిలో సచివాలయ కన్వీనర్ మేకా రమేష్ ఉపాధి హామీ కూలీలకు స్వీట్లు పంపిణీ చేశారు. బాపిరాజుగూడెంలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో మాజీ ఏపీ ఆయిల్ ఫెడ్ రైతు కమిటీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు పాల్గొన్నారు.

**ఘనంగా నివాళులు**

పెదపాడు: పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, మండల సచివాలయాల కన్వీనర్ అక్కినేని గోపీ చంద్ర దుర్గాప్రసాద్, వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎంపీటీసీ కర్రె మరియమ్మ, స్థానిక నాయకులు కొత్తూరు విమలారావు, గోకా శంకరరావు పాల్గొన్నారు. అప్పనవీడులో ఏఎంసీ అధ్యక్షుడు అప్పన ప్రసాదరావు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు.వైస్ ఎంపీపీ అప్పన పద్మావతి, ఎంపీటీసీ బుద్దే రామసీత, సర్పంచ్ చిన్నాల ఝాన్సీ భూషణం, ఏఎంసీ డైరక్టరు వలీ పాల్గొన్నారు. వట్లూరులో రైల్వే గేటు సెంటర్‌లో, కొక్కిరపాడులో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. పాతముప్పర్రులో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ బత్తుల రత్నకుమారి, సర్పంచ్ మెడబలిమి స్వరూపరాణి పాల్గొన్నారు. జయపురంలో ఘంటసాల మోషే ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

### వైఎస్సార్ అగ్రిల్యాబ్ రైతులందరికీ వరం

దెందులూరు: డాక్టర్ వైఎస్సార్ అగ్రి ల్యాబ్ రైతులందరికీ వరమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శనివారం గోపన్నపాలెంలో రూ. 65 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అగ్రి ల్యాబ్‌ను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పశువుల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ, అభివృద్ధి, భద్రత, నిరంతర వైద్యసేవలు, ఇతర అన్ని పరీక్షలకు ఇకపై ఎక్కడికీ వెళ్లనవసరం లేదన్నారు. దెందులూరు నియోజకవర్గంలో రైతులందరూ గోపన్నపాలెంలో ప్రారంభించిన డాక్టర్ వైఎస్సార్ అగ్రి ల్యాబ్‌లో సంపూర్ణ సాంకేతిక పరిజ్ఞానం, నిపుణులైన సిబ్బందితో సేవలందిస్తామన్నారు. జాయింట్ డైరెక్టర్ నెహ్రూ బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్బారావు, వ్యవసాయ సలహా మండలి దెందులూరు మండల చైర్మన్ కొండేటి గంగాధరబాబు, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, ఎంపీటీసీలు సువ్వా ప్రభుదాసు, ఏనుగు అంజలిప్రసాద్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరంకి సత్యనారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, పార్టీ నాయకులు పీవీ రావు పాల్గొన్నారు.

### పేదలందరికీ గృహ నిర్మాణం

ఉంగుటూరు: చేబ్రోలులో వైఎస్సార్ సీపీ నాయకులు దివంగత నేత రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని 14 సంచార జాతి కుటుంబాలను గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు ఇంతకు ముందే అందజేశారు. అందులో 8 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడంతో వారి గృహప్రవేశ కార్యక్రమాలు పండుగ వాతావరణంలో శనివారం నిర్వహించారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా లబ్ధిదారులు శనివారం గృహప్రవేశాలు చేశారు. గృహ సముదాయాలను గ్రామ వైసీపీ నాయకులు సొసైటీ త్రీమెన్ కమిటీ చైర్మన్ యెలిశెట్టి పాపారావు బాబ్జి ప్రారంభించారు. మాజీ సర్పంచి కరణం బుజ్జి, ఎంపీటీసీ సభ్యులు రాయిలక్ష్మి, మనసాల నాగమణి, నాయకులు ఆకులరాజు, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాజహన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ముత్తాబుజ్జి పాల్గొన్నారు.

## రాజన్న ఆశయాలు జగనన్నతో సాకారం


దుగ్గిరాల్లో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ శ్రీధర్, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత నేర్పిన గొప్ప వ్యక్తి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. రాజన్న ఆశయాలకు జగనన్న సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని ఎంపీ, ఎమ్మెల్యేల అధ్యక్షతన అట్టహాసంగా నిర్వహించారు.పెదవేగి మండలంలోని దుగ్గిరాలకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ఎంపీ శ్రీధర్, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. దుగ్గిరాల ప్రధాన కూడలిలోని డాక్టర్ వైఎస్సార్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసిన నేతలు నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు. పినకడిమిలో, కొప్పాక, పెదకడిమిలో డాక్టర్ వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీ కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు అఖండ విజయం సాధించేలా అందరూ కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత నేర్పిన గొప్ప వ్యక్తి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందని అన్నారు. 174 రోజులు రోజుకు 5 నుంచి 6 గంటల పాటు గడపగడపకు మన ప్రభుత్వం పేరుతో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నామని అన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, బీసీ నేత ఘంటా ప్రసాద్, తదితరులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సొసైటీ చైర్‌పర్సన్లు, అన్ని పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడిగా శ్రీనివాస్

దెందులూరు: వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడిగా దెందులూరు మండలం గోపన్నపాలెం ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు మాసగిరి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీనివాస్ ఇప్పటి వరకు వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా జనరల్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. శ్రీనివాస్ పనితీరును గుర్తించి రాష్ట్ర నాయకత్వం జిల్లా గౌరవాధ్యక్షుడిగా నియమించడం సంతోషంగా ఉందని పలువురు ఉపాధ్యాయ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

### గణపవరం తహసీల్దార్‌కు జిల్లా ఉత్తమ అవార్డు

గణపవరం: పశ్చిమగోదావరి జిల్లాలో అత్యధికంగా కౌలు కార్డులు పంపిణీ చేసిన గణపవరం తహసీల్దార్‌కు జిల్లా ఉత్తమ అవార్డు లభించింది. శనివారం భీమవరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి కృష్ణవేణి చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డి.దాసిరాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న పమ్మి లక్ష్మికి ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మీబాబు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, డిప్యూటీ తహసీల్దార్ సన్యాసిరావు, రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు.

### శాకంబరిగా రాట్నాలమ్మ తల్లి

పెదవేగి: రాట్నాలకుంట గ్రామంలో వెలసిన శ్రీరాట్నాలమ్మ తల్లి అమ్మవారు శనివారం శాకంబరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కమిటీ చైర్మన్ చల్ల గోళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నూతన ఆలయం నిర్మించిన తర్వాత మొట్టమొదటిసారిగా అమ్మవారిని శాకంబరీ దేవిగా అలంకరించామన్నారు. ఏపీ ఆయిల్‌ఫెడ్ రైతు కమిటీ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు దంపతులు అమ్మవారికి పూజలు చేశారు. ఆలయ వైస్ చైర్మన్ సర్వేశ్వరరావు, ధర్మకర్తలు మెరుగు వెంకటేశ్వరరావు, నంబూరు జనార్దన్ రావు, ఈడ పార్వతీ ధర్మారావు, పాకలపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.